


" దంతాల సమస్యలు లేనివారు ఉండరు. ఖచ్చితంగా ఏదో సమస్యతో బాధపడుతూనే ఉంటారు. కానీ నొప్పి వచ్చే వరకు దాన్ని గుర్తించరు. ఫలితంగా దంతాల సమస్యలు మరింత పెరిగి అనేక ఇబ్బందులకు దారితీస్తాయి. పళ్ల సమస్యలు ఏమైనా ఉంటే మొదట్లోనే గుర్తించి వాటికి సంబంధించిన వైద్యం చేపించుకోవడం మంచిది. దంతాలు, చిగుళ్లలో వచ్చే వ్యాధులు ముదిరే వరకు ఉండకుండా సరైన వైద్య చేపించుకోవడం ఉత్తమం. చాలా మంది పంటి సమస్య వచ్చినప్పడు సిమెంట్ వేయించుకోవాలని వస్తుంటారు. కానీ అన్ని సందర్భాల్లో సిమెంట్ సరికాదు. అందుకు చక్కని పరిష్కారంగా రూట్‌కెనాల్ ట్రిట్‌మెంట్ అధునాతన పద్దతుల్లో అందుబాటులోకి వచ్చింది. కానీ రూట్‌కెనాల్‌తో నొప్పి మళ్లీ వస్తుందను కుంటారు. కానీ అది కేవలం అపోహ మాత్రమే. రూట్‌కెనాల్ చేయించుకోవడం వల్ల రీఇన్‌ఫెక్షన్ వచ్చే సమస్య ఉండదు.." అని అంటున్నారు **ఏజీఎస్ స్మైల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత, ప్రముఖ దంతవైద్య నిపుణురాలు డా.పి.కవిత.** నేడు డెంటిస్ట్ డే సందర్భంగా దంతాల్లో వచ్చే సమస్యలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె 'కెరటం ప్రతినిధి'తో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలు ఆమె మాటల్లోనే..

కొత్తగూడెం, మార్చి05(కెరటం ప్రతినిధి)

# దంత సమస్యలకు పరిష్కారం రూట్‌కెనాల్

- అన్ని సందర్భాల్లో సిమెంట్‌తో సరికాదు
- అధునాతన పద్దతులతో డెంటల్ ప్రాబ్లమ్స్‌కు సొల్యూషన్
- ఏది తిన్నా వెంటనే నోటిని పుక్కలించడం అలవాటు చేసుకోవాలి
- 8 ఏండ్లు వచ్చే వరకు పిల్లలకు దగ్గరుండి బ్రష్ చేయించాలి
- చిన్నపాటి జాగ్రత్తలు పాటిద్దాం.. దంతాలను సంరక్షించుకుందాం
- ఏజీఎస్ స్మైల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత, ప్రముఖ దంతవైద్య నిపుణురాలు డా.పి.కవిత

## రూట్‌కెనాల్‌తో నొప్పి మళ్లీ రావడం అపోహ మాత్రమే..

**రూట్‌కెనాల్‌తో నొప్పి మళ్లీ రావడం అపోహ మాత్రమే..**

దంతాల లోపల, తెల్లటి ఎనామెల్, డెంటిన్ అనే గట్టి పొర క్రింద పల్ప్ అని పిలువబడే మృదు కణజాలం




Steps for **Root Canal Treatment (RCT)**




ఉంటుంది. ఈ కణజాలం రక్త నాళాలు, నరాలు, బంధన కణజాలాలను కలిగి ఉంటుంది. అయితే ఎనామెల్ వరకు పంటికి రంధ్రం ఏర్పడితే సిమెంట్ ద్వారా దానిని నయం చేసి తిరిగి యథాస్థితికి తీసుకురావచ్చు. కానీ గాయం కాస్తా పెద్దదిగా మారి పల్ప్ వరకు చేరుకుంటే మాత్రం రూట్‌కెనాల్ ద్వారా నయం చేయాల్సి ఉంటుంది. రూట్‌కెనాల్‌లో ముందుగా దెబ్బతిన్న దంతం భాగంలో అనస్థీషియా ఇచ్చి ఇన్‌ఫెక్షన్ అయిన భాగాన్ని, పన్ను చివరి వరకు శుభ్రం చేసి వేరే మెటీరియల్‌తో ఫిల్ చేసి క్యాప్ వేస్తారు. దీనిమూలంగా దంతాలకు రీఇన్‌ఫెక్షన్ రాకుండా ఉండడంతో పాటుగా పన్ను ఆరోగ్యం మెరుగుపడుతుంది. సిమెంట్ వేసుకున్నప్పు డు ఏదైనా గట్టి పదార్థం నమిలినప్పుడు అది విరిగిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి దంతాల ఆరోగ్యం మంచిగా మెరుగుపడాలంటే రూట్‌కెనాల్ చేపించుకోవడం ఉత్తమమైన మార్గం. అయితే రూట్‌కెనాల్‌కు కూడా అవకాశం లేకుంటే అధునాతన పద్దతుల ద్వారా అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్ వేసుకోవచ్చు.

**ఏది తిన్నా నోటిని శుభ్రం చేసుకోవాలి..**

తిన్న ఆహారం పళ్లల్లో ఉండిపోయి నొప్పి వస్తూ ఉన్నా.. చిగుళ్ల నుంచి రక్తం కారుతున్నా ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా డెంటిస్ట్‌ని సంప్రదించాలి. పళ్ల సందుల్లో ఉండిపోయిన ఆహారా న్ని తీసేటప్పుడు వాడే పరికరాలు చిగుళ్లకు గుచ్చుకుని రక్తం వస్తూ ఉంటుంది. దీని మూలంగా పళ్లకు రంధ్రాలు పడి త్వరగా దెబ్బతినే అవకాశం ఉంది. అలాంటప్పుడు సమస్య వచ్చిన మొదట్లోనే డెంటిస్ట్‌లను సంప్రదించడం ఉత్తమం. 14 ఏండ్లలోపు పిల్లలకు పెద్దలు వాడే టూత్‌పేస్ట్ వాడకూడదు. దీనిమూ లంగా అనేక దంత సమస్యలు వచ్చే అవకాశం లేకపోలేదు. అంతేకాదు చిన్నపిల్లలకు మొదటి పన్ను వచ్చిన దగ్గర నుంచే వేలితో రుద్దడం అలవాటు చేయాలి. చిన్నతనం నుండే రోజుకి రెండు సార్లు బ్రెష్ చేయడం నేర్పించాలి. 8 ఏండ్లు వచ్చే వరకు పిల్లలకు దగ్గరుండి బ్రష్ చేయించాలి. పళ్ల సమస్య ఉన్నవారికి పన్ను గుంజుతున్నట్టు అనిపిస్తుంది. అయితే దీన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తుం టారు. ఇది సరైన పద్దతి కాదు. వెంటనే మంచి దంత వైద్యు లను సంప్రదించాలి. పళ్లకు సంబంధించి ఎక్కువగా కనిపించేవి చిగుళ్ల సమస్యలు, పిప్పి పళ్లు, పళ్లు అరిగిపోవడం, నోటి దుర్వాసన, పళ్ల రంగు మారడం, గట్టిగా బ్రెస్ చేయడం వంటి వాటి వల్ల వస్తుంటాయి. బ్రెష్ చేస్తున్న సమయంలో కూడా చిగుళ్ల వెంట రక్తం కారడం చూస్తుం టాం. ఈ సమస్యలన్నీ పళ్లను శుభ్రంగా ఉంచుకోకపోవడం వల్లనే వస్తుంటాయి. అయితే చిన్న నొప్పే కదా.. అని నిర్లక్ష్యం చేస్తుంటారు. వెంటనే వైద్యులను సంప్రదించి సరైన వైద్యం తీసుకోవాలి

### క్యాంప్‌ల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం..



చిన్నపిల్లల్లో జంక్ ఫుడ్ తినడం పెరిగిపోయింది. ఇవి తిన్నాక నోటిని శుభ్రం చేసుకోకుంటే పంటిలో ఉండిపోయి అనేక సమస్య లు వచ్చే అవకాశం ఉం టుంది. అంతేకాదు పెద్దవా రిలో కూడా సరైన అవగా హన లేక పంటి సమస్య లకు గురవుతు న్నారు. కాబట్టి దంతాలకు సంబంధించిన సమస్యలను ఏజీఎస్ స్మైల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. మా ఆస్పత్రి ఆధ్వర్యంలో మణుగూరు, భద్రాచలం, చంద్రు గొండ, సుజాతనగర్, జూలూరుపాడు, సింగభూ పాలెం వంటి ప్రాంతాల్లో దాదాపు 20కి పైగా క్యాంపులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాం. రాబోవు కాలంలో మరిన్ని ఏర్పాటు చేస్తాం.

**డా.పి.కవిత, ప్రముఖ దంతవైద్య నిపుణురాలు**
**ఏజీఎస్ స్మైల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత,**